TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epaperteluguj yothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 84 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం 4 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM


## అయోమయంలో
# ఆరోగ్యశాఖ

- వైద్య, ఆరోగ్యశాఖలో ఇన్‌చార్జీల రాజ్యం
- కీలక హెచ్‌ఓడీ పోస్టులు ఖాళీ.. నిర్ణయాల్లో జాప్యం
- టీవీవీపీ కమిషనర్ పదవీ విరమణ చేసి రెండు నెలలు..
- ఆయుష్, నర్సింగ్ రిజిస్ట్రార్‌కు పూర్తిస్థాయి అధిపతులు కరువు



హైదరాబాద్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ లో పాలనాపరమైన స్తబ్దత నెలకొంది. ప్రజ లకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ పరంగా భారీగా నిధులు కేటా యిస్తూ కొత్త ఆస్పత్రులు, వైద్య కళాశా లలు, సూపర్ స్పెషాలిటీ సేవలను విస్తరి స్తుంటే.. కీలక విభాగాలకు పూర్తిస్థాయి అధి పతులు లేకపోవడం వల్ల నిర్ణయాల ప్రక్రి య మందగిస్తోంది. - మిగతా3లో



## ఇక్రిశాట్‌కు క్రిస్పర్ కాస్9

- ఉచితంగా దీర్ఘకాలిక లైసెన్స్ ఇచ్చిన అమెరికా సంస్థలు
- సరికొత్త జన్యు సవరణ వంగడాల రూపకల్పనకు మార్గం సుగమం
- స్వల్ప వ్యవధిలోనే క్షేత్రస్థాయికి కొత్త వంగడాలు

## గ్రీన్‌ఫీల్డ్..
# రయ్ రయ్

- ఖమ్మం--దేవరపల్లి హైవేపై రాకపోకలకు అనుమతి
- 2017లో డీపీఆర్, రూ.3,573 కోట్లతో నిర్మాణం
- హైదరాబాద్ నుంచి రాజమండ్రి, వైజాగ్‌కు సులభంగా ప్రయాణం
- ఇతర మార్గాలతో పోలిస్తే తగ్గనున్న దూరాభారం




ఖమ్మం

ఖమ్మం--దేవరపల్లి నేష నల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తిస్థాయిలో అందు బాటులోకి వచ్చింది. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు 165 కి.మీ మేర నిర్మించిన ఈ రహదారి ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద మొదలై ఏపీలోని రాజమండ్రి సమీపాన ఉన్న దేవరపల్లి వద్ద ముగు స్తుంది. 2017లో ఈ ప్రాజెక్టుకు రూ.3,573 కోట్లతో కేంద్రం ద్వారా అనుమతులు మంజూరయ్యాయి. ఈ రహ దారి నిర్మాణంతో ఏపీ వెళ్లే వారికి సుమారు 100 కి.మీ. కలిసి రానుంది. చిన్నచిన్న పనులు మినహా నిర్మా ణం పూర్తవడంతో ఇన్నాళ్లు వైరా మండలం సోమవరం నుంచే అనుమతించిన వాహనా లను ఆగస్టు 1నుంచి - మిగతా3లో

## మళ్లీ తెలంగాణలో
# ఆ వ్యవస్థ

### సాధ్యాసాధ్యాలపై అధికారుల్లో సందేహాలు
### మళ్లీ 'బ్లాక్ లెవల్' గ్రామీణ పరిపాలన!

- ఎంపీడీవోల ద్వారా అన్ని శాఖల కార్యక్రమాల పురోగతి పర్యవేక్షణకు తాజాగా సీఎం ఆదేశాలు
- టీచర్లు, ఇతర వ్యవస్థలు వారికే రిపోర్ట్ చేసేలా చర్యలు చేపట్టనున్న ప్రభుత్వం
- 1985కు ముందు ఉమ్మడి ఏపీలోనూ బీడీవో వ్యవస్థ ద్వారానే అన్ని పనుల నిర్వహణ
- మెజారిటీ రాష్ట్రాల్లో బ్లాక్ డెవలప్‌మెంట్ వ్యవస్థ ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు.. గతంలో 2,3 మండలాలకు ఇన్‌చార్జీగా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు




హైదరాబాద్

తెలంగాణలో మళ్లీ గతంలోని 'బ్లాక్ లెవల్'గ్రామీణ పరిపాలనకు రంగం సిద్ధమవుతోందా ? ముఖ్యంగా మండలాల స్థాయిలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలపై పర్యవేక్షణ అనేది పాత పద్ధతుల్లో సాగనుందా ? ఈ ప్రశ్నలకు ప్రభుత్వవర్గాల నుంచి అవుననే సమాధానం వస్తోంది. 1985లో మండల వ్యవస్థ - మిగతా7లో

## ప్రధాని వీడియో తొలగింపునకు
# జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి

- మెటాతో పార్లమెంటరీ ప్యానెల్ చీఫ్
- అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు? అని మెటా అధికారులను ప్రశ్న
- "ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?
- క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది






## 19 మందితో కర్ణాటక మంత్రివర్గ విస్తరణ

- సీఎం డీకేతో కలిసి 33కు చేరిన మంత్రివర్గ సభ్యులు
- కార్యక్రమానికి హాజరుకాని సిద్దరామయ్య

## రుణం తీర్చుకునేందుకు
# పెట్టుబడులతో రండి

- ప్రపంచ దేశాలతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం
- పారిశ్రామికంగా, సామాజికంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో మీ వెన్నంటి ఉంటాం
- 'ఆటా' మహాసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్

పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు పెట్టుబడులతో రావాలని ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్), ఎన్నారైలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని మేరీల్యాండ్ స్టేట్ బాల్టిమోర్‌లో జరిగిన 19వ ఆటా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవాసులనుద్దేశించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ హోదా కలిగిన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వారు సంపాదించిన విజ్ఞానం, అనుభవాన్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగించాలని కోరారు. పారిశ్రామికంగా, సామాజికంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో మీ వెన్నంటి - మిగతా7లో

## బీజేపీ కంచుకోట కూలడానికి కారణాలివే

- రాజకీయ చాణక్యుడి మాస్టర్ స్ట్రోక్.. బిహార్‌లో మారిన లెక్కలు!
- 30 ఏళ్ల బీజేపీ ఆధిపత్యానికి చెక్ పెట్టిన జన్ సురాజ్ పార్టీ
- బీజేపీ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పీకే ఘనవిజయం
- ప్రత్యక్ష రాజకీయాల్లో బోణీ కొట్టిన ఎన్నికల వ్యూహకర్త



# చిల్లకల్లు చెరువుపై 'చీకటి' రాజ్యం
# నిబంధనలు తూచ్..రాత్రివేళల్లో యథేచ్ఛగా దందా!





అర్ధరాత్రి చేపల వేట, చిల్లకల్లు గ్రామస్థుల ఆగ్రహం...
అధికారుల తీరుపై అనుమానాలు!..
అర్ధరాత్రి చేపల వేట.. చిల్లకల్లు చెరువులో ఏం జరుగుతోంది?..

జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 03 తెలుగు జ్యోతి ప్రతినిధి:

చిల్లకల్లు గ్రామ చెరువులో అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా చేపల పట్టివేత జరుగుతోందంటూ గ్రామస్థుల ఆరోపణలు సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి..అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్... చిల్లకల్లు గ్రామంలోని చేపల చెరువులో కొంతకాలంగా అర్ధరాత్రి వేళల్లో చేపలు పట్టివేత జరుగుతోందంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయాల్లో చెరువులోకి వెళ్లి ఇష్టానుసారంగా చేపలు పట్టుకుంటున్నారని, దీనిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో చేపల పెంపకం, పట్టివేతకు సంబంధించి నిబంధనలు, అనుమతులు ఉన్నాయా? ఎవరి ఆధ్వర్యంలో చేపలు పట్టిస్తున్నారు? అర్ధరాత్రి సమయంలో చేపలు పట్టేందుకు ఎవరు అనుమతులు ఇచ్చారు? అనే ప్రశ్నలు ప్రస్తుతం చిల్లకల్లు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. "అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇష్టారాజ్యంగా చేపలు పట్టుకుంటు న్నారా?" అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చెరువు ఎవరి ఆధీనంలో ఉంది.. చేపల పట్టివేతకు సంబంధించిన హక్కులు ఎవరికి ఉన్నాయి. ఇప్పటివరకు చేపల పట్టివేతకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇచ్చారు అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

**అధికారుల తనిఖీ చేయాలని డిమాండ్...**

చిల్లకల్లు చెరువులో జరుగుతున్న చేపల పట్టివేతపై సంబంధిత మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపలు పట్టినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉండేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో అక్రమంగా చేపల వేటకు అడ్డుకట్ట వేయాలని చిల్లకల్లు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



బితెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో.. రాంనగర్ కాలనీ రామస్వామి దేవాలయం నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక
బిమంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక!

హైదరాబాద్ ఆగస్టు 03 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో..:02-08-2026 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు రాంనగర్ కాలనీ రామస్వామి దేవాలయం నాగర్ కర్నూల్ జిల్లా నందు తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు కల్వరాల శ్రీనివాసులు, అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్, ,ఉపాధ్యక్షులుమనిగిల్లా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శినర్సాయిపల్లిశ్రీనివాసులు,కోశాధికారిపంతులచంద్రమౌళి, సలహాదారులు జె శ్రీనివాసులు, ఈ కార్యక్రమం సందర్భంగా అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ కమిటీని ఏకగ్రీవంగానియమించుకోవడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు అందరం కలిసికట్టుగా అన్ని కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంగళవాద్య కళాకారుల సంఘము

## ?మొక్క నాటుదాం.. భావితరాలకు స్వచ్ఛమైన భవిష్యత్తునిద్దాం...





పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..
తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చేపలమడుగు వీరబాబు పిలుపు..

చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 03 తెలుగు జ్యోతి ప్రతినిధి:

చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో వనమహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఇంటా పచ్చదనం పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, ఉప సర్పంచ్ గోగుల నాగమణి, మేటు మడిపల్లి రామకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయకుడిగా కాదు... సేవకుడిగా పనిచేస్తా - సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వర రావు...



ముష్టికుంట్లలో గ్రామాభివృద్ధి బాట: గ్రామసభలో కీలక నిర్ణయాలు..

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 03 తెలుగు జ్యోతి ప్రతినిధి:

ముష్టికుంట్ల గ్రామ పంచాయతీ ఆఫీసులో గ్రామసభలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటలు తవ్వాలని వాటికి సంబంధించిన విబిజి రామ్ నుండి ప్రభుత్వం నిధులు ప్రతి ఒక్కరికి అకౌంట్లో బదిలీ చేస్తుందని,శిధిల అవస్థలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని మన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కోరడమైనదని, అతి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని,గ్రామంలో దోమల నివారణ చర్యల గురించి సర్పంచ్ మాట్లాడడం జరిగింది. డ్వాక్రా గ్రూపులు సమావేశం కావడానికి వివో బిల్డింగ్ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని,గ్రామంలో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ నేను ఒక నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తున్నానని, ముష్టికుంట్ల అభివృద్ధియే నా లక్ష్యం అని గౌరవ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడడం జరిగింది.

## ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఆశీస్సులు పొందడం నా జీవితంలో చిరస్మరణీయ ఘట్టం...



బీజేపీ నాయకులు నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్(బి ఎల్ ఏ-1)"పోకతోట సింహాచలం"

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలిసి వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని బీజేపీ నాయకులు, నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ (బి ఎల్ ఏ -1) పోకతోట సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇది నాకు వ్యక్తిగతంగా లభించిన గౌరవంగా నేను భావించడం లేదు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవంగా నేను భావిస్తున్నాను. ఈ అవకాశం భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త అంకితభావానికి గుర్తింపు" అని అన్నారు. ఈ అపూర్వమైన అవకాశాన్ని కల్పించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, సంఘటన్ మంత్రి శ్రీ మధుకర్ జీ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం కి, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ పూడి తిరుపతిరావు కి, జిల్లా ఇన్చార్జ్ ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నరసన్నపేట నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, మండల ఇంచార్జులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు మరియు తనపై విశ్వాసం ఉంచి ఈ గౌరవానికి కారణమైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పోకతోట సింహాచలం పేర్కొన్నారు. "పార్టీ బలోపేతం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు.

## మెగా హెల్త్ క్యాశీప్ నిర్వహించిన బంజేరుపల్లి ఫోరం అధ్యక్షులు - భూక్య రమేష్ రాథోడ్

నెక్కొండ తెలుగు జ్యోతి ప్రతినిధి:





బంజరపల్లి గ్రామంలో వర్షాకాల లో సీజనల్ వ్యాధులను ప్రబలకుండా గ్రామంలో సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించడం జరిగింది. మెడికల్ సూపర్వైజర్ మరియు మెడికల్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ సహకారంతో క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు వార్డు మెంబర్ మహేశ్వరి సెక్రెటరీ బీరు రాధిక బోడ భాస్కర్ నాయక్ మరియు గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు వినతిపత్రం



నెక్కొండ తెలుగు జ్యోతి ప్రతినిధి:

ఇటీవల అకాల మరణం చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని నెక్కొండ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కి నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్ గౌడ్, దాసరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, ఈదునూరి వెంకన్న, మాతంగి రాజు, సిరిపోతుల సురేష్, వడ్డే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

హైదరాబాద్ ఆగస్టు 03( తెలుగు జ్యోతి ప్రతినిధి)



ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం డి.పోచంపల్లి నివాసులు బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నేత దుండిగల్ మునిసిపల్ ఎక్స్. చైర్మన్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నోట్‌బుక్‌ల పంపిణీ ద్వారా విద్యార్థులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి జక్కుల శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కోల్తుర్ మల్లేష్, ప్యాక్.ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు లద్దిపీర్ల బిక్షపతి గౌడ్, ఈ.శ్రీనివాస్ గౌడ్, దార మహేష్, శంకరప్ప, మేడల వెంకటేష్ గౌడ్, నినీత్ చౌదరి, శంకర్ గౌడ్, సాయి, పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుల సమక్షంలో కోసూరు వెంకటేశ్వర్లుకు ఘన నివాళి...

కోసూరు వెంకటేశ్వర్లు భౌతికకాయానికి తన్నీరు నాగేశ్వరరావు నివాళులు...

జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 03 తెలుగు జ్యోతి ప్రతినిధి:



జగ్గయ్యపేట పట్టణం 1వ వార్డు ఎన్.జి.ఓ.ఎస్ కాలనీ కు చెందిన కోసూరు వెంకటేశ్వర్లు (మంగళ బాబు) ఆకస్మిక మరణాన్ని చింతిస్తూ ఈ రోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ, ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మెట్టు ఏడుకొండలు, 2 వ వార్డు అధ్యక్షులు షేక్ బాబు తదితరులు నివాళులర్పించారు.

# ఎన్‌హెచ్ 65పై ట్రాఫిక్ సమస్యలకు చెక్..!







**ముత్తంగి. ఇస్నాపూర్. రుద్రారం వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**నీటి నిల్వలు వెంటనే తొలగించాలి..**

పటాన్‌చెరు, ఆగస్టు 3: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు.. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నిర్వహించాలని సూచనలు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా హైదరాబాద్.ముంబై జాతీయ రహదారి .ఎన్‌హెచ్.65.పై తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీ, వర్షాకాలంలో నీటి నిల్వలు, కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ సోమవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ పాయింట్లు, ముత్తంగి సమీపంలోని పిస్తా హౌస్ వద్ద తరచూ నీరు నిలిచే ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులపై అధికారులతో చర్చించారు. వర్షం కురిసిన ప్రతిసారి నీటి నిల్వల కారణంగా భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇస్నాపూర్ నుంచి రుద్రారం వరకు కొనసాగుతున్న ఎన్‌హెచ్.65 రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు, హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు, వాహనాల రాకపోకలు తదితర అంశాలను సమీక్షించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ట్రాఫిక్ ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని, పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు.ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, వర్షాల సమయంలో నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అత్యవసర సేవల వాహనాలు, అంబులెన్సులు, పాఠశాల బస్సులు, ప్రజా రవాణా వాహనాలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జాయింట్ సీపీ స్టేషన్ పనితీరు, సిబ్బంది బలం, ట్రాఫిక్ అమలు చర్యలు, రోడ్డు ప్రమాదాల నమోదు, పెండింగ్ కేసులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని, డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలను మరింత ముమ్మరం చేసి ఎక్కువ కేసులు నమోదు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్రమశిక్షణతో ట్రాఫిక్‌ను నియంత్రించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రాఫిక్ పర్యవేక్షణను మరింత




సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కూడా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్- శ్రీమతి శేషాద్రిణి రెడ్డి, ఐపీఎస్, మియాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ ఆది మూర్తి, పటాన్‌చెరు ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రోడ్డు భద్రత, నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం పట్ల స్థానిక వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలతో రాబోయే రోజుల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ వాసవి సేవక్ ఆధ్వర్యంలో అన్నదానం





నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 3

హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో శ్రీ వాసవి సేవక్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కల్వ సుజాత పాల్గొని అన్నదాన సేవా కార్యక్రమాన్ని అభినందించారు.
ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ స్టేట్ వాసవి సేవక్ ఫౌండర్ చైర్మన్ అల్లాడి మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి ప్రేమతో అన్నప్రసాదం అందించాలనే పవిత్ర సంకల్పంతో సేవే పరమో ధర్మః అనే భావనతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి దాతకు మరియు సేవకులకు శ్రీ వాసవి సేవక్ కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.అన్నదానం మహాదానం... ఆకలితో ఉన్న వారి కడుపు నింపడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవక్ పి ఎస్ టి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ , కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు మరియు ఆర్యవైశ్య బంధువులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ముందుగానే గుడుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి మిద్దెల మల్లారెడ్డి




తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 3:

వచ్చే ఆదివారం జరగనున్న బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను పండుగకు రెండు మూడు రోజుల ముందుగానే పూర్తి చేయాలని మిద్దెల మల్లారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.ప్రతి గుడి వద్ద తగిన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో మొరం, డస్ట్, కంకర వేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గతంలో పండుగ రోజునే పనులు చేపట్టడం వల్ల భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేసిన ఆయన, ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందస్తుగా అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డితో పాటు గంగారం సంగారెడ్డి పాల్గొన్నారు.

# దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి





**దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**

తెలుగుజ్యోతి రంగారెడ్డి, ఆగస్టు 3:

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కే. వెంకటస్వామి అధ్యక్షత వహించగా, జిల్లా ఇన్‌చార్జి టి. రామకృష్ణ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రభుత్వం దళితులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం విడుదల చేయాలని, దశాబ్దాలుగా సాగు చేస్తున్న అసైన్డ్ భూములపై పరిమితులను తొలగించి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు.అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళిత కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దళితుల విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో వినియోగించాలని డిమాండ్ చేశారు. నిరుపేద దళితులకు ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు పంపిణీ చేయాలని, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి నెలకు రూ.10 వేల గౌరవ వేతనం అందించాలని కోరారు.స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న పారిశ్రామిక రుణ సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సిపిఐ పార్టీ కార్యదర్శి కే. చందు యాదవ్, జెట్టి శ్రీనివాస్, డీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి ఎస్. కొండలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కూన సుధాకర్, ఎస్. నారాయణ, కూన కాసిం, బి. రామస్వామి, ఎస్. నరసమ్మ, రఘు, భాస్కర్, చెన్నయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసంలో గోరింటాకు...

## ఆచారంలో ఆరోగ్య రహస్యం...

**చర్ల గోపులారం అంగన్వాడిలో చిన్నారులతో ఘనంగా గోరింటాకు వేడుక.**

**అంగన్వాడీ టీచర్ శ్రీమతి పట్నం అనసూయ.**

తెలుగు జ్యోతి దినపత్రిక 3 ఆగస్టు, సంగారెడ్డి ప్రతినిధి.




సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలోని చర్లగోపులారం లో ఆషాడ మాసం సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిన్నారి ఆడపిల్లలతో అంగన్వాడీ టీచర్ పట్నం అనసూయ సాంప్రదాయపద్ధంగా గోరింటాకు వేడుక నిర్వహించారు. చిన్నారులకు మన సాంస్కృతి, సాంప్రదాయాలతో పాటు వాటి వెనుక ఉన్న ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ పట్నం అనసూయ తెలిపారు. ఆషాడ మాసంలో ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం మన తెలుగు సాంప్రదాయంలో ప్రత్యేక ఆచారమని, వేసవి అనంతరం వర్షాకాలం ప్రారంభమై వాతావరణం చల్లబడే సమయంలో శరీరం కొత్త వాతావరణానికి అనుకూలంగా మారెందుకు గోరింటాకు ఉపయోగపడుతుందని వారు వివరించారు. గోరింటాకు వల్ల శరీరంలోని వేడి తగ్గి చల్లదనాన్ని కలిగించడంతోపాటు చేతులకు సహజ సౌందర్యం కూడా చేకూరుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉత్సాహంగా గోరింటాకు పెట్టించుకోగా, వారి తల్లులు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. చిన్నారులకు మన సాంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేసే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ, ఆయా నిరూప పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించిన జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 3:






శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్, శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్‌తో కలిసి వర్షాల నేపథ్యంలో నీరు నిలిచే ప్రాంతాలను సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మల్కం చెరువు, భారత ఎన్నికల సంఘం కార్యాలయం పరిసరాలు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) ప్రాంగణం తదితర ప్రాంతాలను సందర్శించి, వర్షపు నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించారు.నీటి నిల్వ కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధికారులకు సూచించారు.

# ఐక్య మత్యమే మహాబలం
# సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్...





సంగారెడ్డి పట్టణంలో తమ్మలి కుల సంఘస్తులు నిర్వహించిన ఆషాడ వనభోజనాల కార్యక్రమం లో పాల్గొన్న సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్.
జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలో తమ్మలి కుల సంఘస్తులు ఘనంగా నిర్వహించిన బోనాలు, వనభోజనాలు.



తెలుగు జ్యోతి న్యూస్ 3 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో ఈరోజు తమ్మలి సంగం బోనాలు నిర్వహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ, ఒక కుటుంబంలో ఉన్న ఇద్దరు అన్నద మ్ముల ఐక్య మత్యంగా ఉండలేరు, కానీ ఈరోజుల్లో తమ్మలి కులం సంఘస్తులు ఏకతాటిపై ఇంత చక్కగా పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని సంగారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ అన్నారు. సంగారెడ్డిలో ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి కులస్తులు నిర్వహించిన ఆషాడ వనభోజనాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి మాట్లాడారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి తమ్మలి కులస్తులు మొట్టమొదటిసారిగా బోనాలతో అమ్మవారీ కరుణ కాటాక్షాలు పొందడం ఆనందమ న్నారు. తమ్మలి కులస్తులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని కొనీ యాడారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఈ వనభోజనాల కార్యక్రమానికి సుమారు 300 మంది రావడం చూసి ఆశ్చర్యం కలిగిందన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. సంఘం భవనానికి స్థలం కేటాయింపులు తమ నాయకులు సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తో చర్చించి తమ్మలి కులం సంఘం భవనానికి స్థలం కేటాయించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వటపత్ర సాయి, మాజీ అధ్యక్షులు దాకూర్ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు బాబన్న, మాజీ అధ్యక్షులు నర్సింలు, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రామప్ప లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, సంఘం నాయకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరుకు వెలుగుల హారం.. రూ.50 లక్షలతో
# 53 హైమాస్ట్ లైట్ల ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి ఆగస్టు 3

కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. రూ.50 లక్షల వ్యయంతో మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన 53 హైమాస్ట్ (ఐమాక్స్) లైట్లను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం ప్రారంభించారు. తిమ్మాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, అక్కివేనిగూడ, కుమ్మరిగూడ, కొత్తూరు, కొత్తూరు తండా తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "కొత్తూరు మున్సిపాలిటీకి కొత్త కళ వచ్చింది. ప్రజల భద్రత, సౌకర్యమే ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, కాలనీల్లో హైమాస్ట్ లైట్లు అందుబాటులోకి రావడంతో చీకటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రాత్రివేళల్లో ప్రయాణించే ప్రజలు, వాహనదారులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కొత్తూరు మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి, సీఐ నాగార్జున రెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సర్పంచ్ కొమ్ము కృష్ణ, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచులు ఏనుగు జనార్దన్ రెడ్డి, జగన్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, కర్రోళ్ల సురేందర్, కమ్మరి జనార్దన్ చారి, ఇందూరి శ్రీనివాస్, పీర్లగూడెం మహేష్ గౌడ్, గోవిందు నాయక్, భరత్ గౌడ్, తుప్పర రమేష్, చింత సాయి తేజేశ్వర్, కోస్గి మహేష్, కోస్గి కుమార్, కూన శివకుమార్ గౌడ్, కోస్గి బాలు, కోస్గి దశరథ్, చిలకమర్రి నరసింహ, పాశం కృష్ణ, వెంకటయ్య, జితేందర్ రెడ్డి, శివ, కొండరెడ్డి సుమన్ తదితరులు పాల్గొన్నారు.





# సిడితాండలో భక్తిశ్రద్ధలతో దుర్గామాత
# బోనాల వేడుకలు హాజరైన గ్రామ సర్పంచ్ సర్పంచ్





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 3

నందిగామ మండలం సిడితాండ గ్రామంలో దుర్గామాత (మెరమ్మా యాడి) బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో మహిళల ఆటపాటలు, పోతురాజుల విన్యాసాలు, డీజే సౌండ్, టపాకాయల సందడితో వేడుకలు ఘనంగా సాగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను, పాత్లావత్ శ్రీను నాయక్, మేఘవత్ నాగేష్, పత్తి శ్రీను, నాయకులు మూడావత్ తులసిరామ్, కిషన్ నాయక్, చందర్ నాయక్, లింబ్యా నాయక్, రూపా సింగ్, శంకర్ నాయక్, హేమంత్ నాయక్, రాములు నాయక్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు





కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాదాపూర్ మాజీ బీజేపీ అధ్యక్షుడు మదనాచారి
మాధవరం కృష్ణారావు ప్రోత్సాహం, బొబ్బ నవత రెడ్డి సహకారంతో చేరికలు

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 3:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ మాజీ బీజేపీ అధ్యక్షుడు మదనాచారి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ చేరికలు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రోత్సాహంతో, బొబ్బ నవత రెడ్డి సహకారంతో, శ్రీనివాస్ గౌడ్, రాయల కార్తిక్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, అభినంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో వైభవంగా గ్రామదేవతల బోనాల





గ్రామ దేవతల కరుణా కటాక్షాలు
ప్రజలందరిపై ఉండాలి
గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 3

కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబాటి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల ఊరేగింపు సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, డప్పుల మేళాలు, కళాకారుల నృత్య ప్రదర్శనలు, సంప్రదాయ వేషధారణలు గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. యువకులు ఉత్సాహంగా చిందులు వేస్తూ బోనాల శోభను మరింత పెంచారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా మాట్లాడుతూ గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని, గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామాలు సుఖసంతోషాలు, పాడిపంటలతో అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ది గౌడ్, ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, వార్డు సభ్యులు గట్టు లక్ష్మి చంద్రయ్య, వడ్ల శివ చారి, అరవింద్ గౌడ్, శ్రీదేవి దయానంద్, జ్ఞానేశ్వర్, మోడీ వినోద్ దర్శన్, మైలారం దేవేందర్, మీసాల స్వప్న సదానందం, నాయకులు కాసారం రాజు, మోడీ శేఖర్, కాసారం దయాకర్, గుండు అనంతయ్య, సంపత్ కుమార్, కావాలి యాదయ్య, మధుసూదన్ రెడ్డి, మల్కాపురం మల్లేష్, వడ్డే హనుమంతు, ఎస్.డి. సలీం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాపిల్ కీలక నిర్ణయం!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ వేగంగా విస్తరిస్తూ.. సైబర్ సెక్యూరిటీ రంగంపైనా ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో.. టెక్ దిగ్గజం యాపిల్ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీ పరిశోధకులు ఒకేసారి సమర్పించగలిగే సెక్యూరిటీ రిపోర్టుల సంఖ్యపై పరిమితి విధించింది. దీనికి ప్రధాన కారణం.. చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ సహాయంతో పెద్ద ఎత్తున భద్రతా లోపాలకు సంబంధించిన సమస్యలు రావడమే. దీంతో ప్రతి రిపోర్టును పరిశీలించడం యాపిల్ బృందానికి భారంగా మారిందని కంపెనీ తెలిపింది. యాపిల్‌లో ప్రతి సెక్యూరిటీ రిపోర్టును నిపుణులు విడిగా పరిశీలించి, అందులో నిజంగా లోపం ఉందా?, లేదా?.. అనే విషయాన్ని నిర్ధారిస్తారు. కానీ.. ఇటీవల ఏఐ సృష్టించిన అనేక రిపోర్టుల్లో వాస్తవానికి సంబంధం లేని లేదా.. కేవలం ఊహాజనిత

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# కరుణ చూపని వరుణుడు.. అన్నదాత ఆర్తనాదాలు పట్టించుకోని సంబంధిత అధికారులు....?







**25 రోజులుగా బైరోడు బట్టికి గండి --**
**కొత్తవలస రైతులకు సాగునీరు అందక ఆందోళన....**

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

2--3 రోజుల్లో మరమ్మతులు చేపట్టకపోతే సొంత ఖర్చుతో గండి పూడ్చేస్తామని మాజీ ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు అన్నారు."జై జవాన్ -- జై కిసాన్" అనే నినాదంలో రైతుకు అత్యున్నత స్థానం కల్పించినప్పటికీ, ఆ నినాదం నేటి పరిస్థితుల్లో ప్రసంగాలకే పరిమితమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సహకరించకపోవడం, ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొంటున్నారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల సాగు తీవ్ర సంక్షోభంలో పడింది. మరోవైపు అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను రైతులకు సకాలంలో అందించడంలో సంబంధిత నీటి సంఘం అధ్యక్షులు, సంబంధిత అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు.తురకపేట నుంచి శ్రీరాంపుట్టి వరకు వెళ్లే బైరోడు బట్టికి సుమారు 25 రోజుల క్రితం గండి పడినప్పటికీ, ఇప్పటి వరకు మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో కొత్తవలస గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములకు సాగునీరు చేరడం లేదని రైతులు వాపోతున్నారు. సమస్యపై ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కొత్తవలస గ్రామ మాజీ ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బైరోడు బట్టికి పడిన గండిని తక్షణమే పూడ్చి కొత్తవలస పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.అలాగే, రెండు నుంచి మూడు రోజుల్లో అధికారులు మరమ్మతు పనులు పూర్తి చేయని పక్షంలో, తాను సొంత ఖర్చుతో గండిని పూడ్చించి కొత్తవలస రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటానని ప్రకటించారు.సాగునీటి సమస్యను అత్యవసరంగా పరిష్కరించి రైతులకు సాగునీరు అందేలా ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అన్ని సంస్కృతులకు సమాన గౌరవమే భారతీయతకు ప్రతీక







**ఆల్విన్ కాలనీలో ఘనంగా "బోల్ భమ్" ఆధ్యాత్మిక ఉత్సవం..**
**భక్తులతో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్**

హైదరాబాద్, ఆగస్టు 3: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో నివసిస్తున్న ఉత్తర భారత, ఒడిశా రాష్ట్రాలకు చెందిన భక్తులు నిర్వహించిన పవిత్ర "బోల్ భమ్" ఆధ్యాత్మిక ఉత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులను, భక్తులను ఆప్యాయంగా కలుసుకున్న మాద్రి పృథ్వీరాజ్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశం భిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల సమ్మేళనమని, ప్రతి సంస్కృతిని సమాన గౌరవంతో ఆదరించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.సర్వమత సామరస్యం, పరస్పర గౌరవం, సామాజిక ఐక్యతతోనే సమాజం మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఉత్తర భారత, ఒడిశా ప్రాంతాల ప్రజలు తమ సంప్రదాయాలను తెలంగాణలోనూ భక్తిశ్రద్ధలతో కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు.ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. "సర్వమత సౌహార్దం మన సంస్కృతి... ప్రజల మధ్యే ప్రజలతోనే నా జీవితం" అనే సందేశాన్ని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఉత్తర భారత, ఒడిశా రాష్ట్రాలకు చెందిన భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఏటీఎంల వద్ద అమాయకులనే టార్గెట్‌గా చేసుకున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు...

అమీన్‌పూర్ పోలీసుల చాకచక్యంతో 6 మంది అరెస్ట్.. ఇద్దరు పరారీలో...

అమీన్‌పూర్, ఆగస్టు 3: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

130 ఏటీఎం కార్డులు, పి ఓ ఎస్ మెషీన్లు, ఆటోలు, మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం వృద్ధులే లక్ష్యంగా "సహాయం" పేరుతో కార్డులు మార్చి లక్షల రూపాయలు కాజేసిన కేటుగాళ్లు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారులు మరోసారి తమ దర్యాప్తు నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఏటీఎం కేంద్రాల వద్ద అమాయక ప్రజలను, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని "సహాయం చేస్తున్నాం" అంటూ నమ్మబలికి వారి ఏటీఎం కార్డులను మార్చి, బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయలు కాజేస్తున్న అంతర్రాష్ట్ర నేర ముఠాను అమీన్‌పూర్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలకు చెందిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం, జూలై 29న కిస్తారెడ్డిపేట్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రానికి డబ్బులు డ్రా చేసుకునేందుకు వెళ్లిన ఓ వ్యక్తిని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు గమనించారు. "మేము సహాయం చేస్తాం" అంటూ అతని వద్దకు వెళ్లి ఏటీఎం కార్డు తీసుకుని పిన్ నంబర్ తెలుసుకున్నారు. చాకచక్యంగా అసలు కార్డును మరో కార్డుతో మార్చి తిరిగి బాధితుడికి అందించారు. అనంతరం ఆ కార్డును ఉపయోగించి బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి రూ.65,400 అక్రమంగా విత్‌డ్రా చేశారు. ఖాతా నుంచి డబ్బులు డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.ఫిర్యాదు అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఏటీఎం కేంద్రాల సీసీటీవీ ఫుటేజ్‌లు, సాంకేతిక ఆధారాలు, బ్యాంకు లావాదేవీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిందితుల కదలికలను గుర్తించారు. పలుమార్లు రాష్ట్రాల మధ్య సంచరిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.అరెస్టైన నిందితుల్లో షాజాద్ అలియాస్ సజ్జు (19), అజ్రుద్దీన్ (25), మహ్మద్ వసీమ్ (25), సాకిబ్ (28), మహ్మద్ అస్ఫాక్ ఖాన్ (25), మహ్మద్ జాఫర్ (20) ఉన్నారు. వీరిలో కొందరు ఆటో డ్రైవర్లు కాగా, మరికొందరు ఇతర వృత్తులు నిర్వహిస్తూ ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు సోహిల్, ముబారక్ ప్రస్తుతం పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**మోసం చేసే విధానం ఇదే...**

ఈ ముఠా సభ్యులు ఎక్కువగా రద్దీ తక్కువగా ఉండే ఏటీఎం కేంద్రాలను ఎంచుకునేవారు. ఒంటరిగా డబ్బులు డ్రా చేసేందుకు వచ్చిన వృద్ధులు, మహిళలు లేదా ఏటీఎం వినియోగంలో అనుభవం తక్కువగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని దగ్గరకు వెళ్లి సహాయం చేస్తామని నమ్మించేవారు. ఈ క్రమంలో బాధితుల పిన్ నంబర్‌ను గమనించి, అసలు కార్డును తమ వద్ద ఉన్న మరో కార్డుతో మార్చేవారు. బాధితులు విషయం తెలుసుకునేలోపే ఆ కార్డుతో వివిధ ఏటీఎంలలో నగదు డ్రా చేయడం, పి ఓ ఎస్ ప్ మెషీన్ల ద్వారా లావాదేవీలు నిర్వహించి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేవారు.

పోలీసుల విచారణలో ఈ ముఠా అమీన్‌పూర్, హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాలతో పాటు హర్యానా రాష్ట్రంలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు వెల్లడైంది. వివిధ రాష్ట్రాల్లో ఒకే తరహా మోసాలు చేస్తూ ప్రజలను లక్ష్యంగా చేసుకున్న ఈ గ్యాంగ్‌పై మరిన్ని కేసులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**భారీగా స్వాధీనం**

నిందితుల వద్ద నుంచి పోలీసులు మొత్తం 130 ఏటీఎం కార్డులు, 2 భీమ్ యూపీఐ పి ఓ ఎస్ స్వైప్ మెషీన్లు, 3 ఆటో రిక్షాలు, 5 మొబైల్ ఫోన్లు, అలాగే రూ.27,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఏటీఎం కార్డుల ఆధారంగా మరిన్ని బాధితులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

పోలీసుల కృషికి కమిషనర్ ప్రశంసలు

ఈ అంతర్రాష్ట్ర నేర ముఠాను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారులు, దర్యాప్తు బృందం పనితీరును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ప్రజల ఆస్తులను కాపాడడంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడం అభినందనీయమని పేర్కొన్నారు.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక**

ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఏటీఎం కేంద్రాల్లో అపరిచితుల సహాయం తీసుకోవద్దని, ఏ పరిస్థితుల్లోనూ ఏటీఎం పిన్ నంబర్‌ను ఇతరులకు చెప్పవద్దని, ఏటీఎం కార్డును ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. లావాదేవీలు నిర్వహించే సమయంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఏటీఎం కేంద్రాల వద్ద అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కాలంలో ఏటీఎం మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ఆర్థిక నష్టానికి దారితీసే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. వృద్ధులు, మహిళలు, మొదటిసారి ఏటీఎంలను ఉపయోగిస్తున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




# పూజిత ఎన్క్లేవ్ నూతన ప్రెసిడెంట్ గా గెలిచిన అనంతుల విద్యాసాగర్

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 3



నిజాంపేట సర్కిల్ రాజీవ్ గాంధీ నగర్ పూజిత ఎంక్లేవ్ లో ఆదివారం (02-ఆగస్ట్-2026) రోజున పూజిత ఎన్క్లేవ్ లో నూతన అధ్యక్ష ఎన్నికలలో జరిగిన రెసిడెంట్ రిప్రజెంటేటివ్ ప్యానెల్ నుండి అధ్యక్షుడిగా గెలిచిన అనంతుల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రాపాల శ్రీనివాస్ రావు చౌదరి, సహాయ కోశాధికారి నాగార్జున కంభం. గెలుపొందినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికలలో గెలిచిన నూతన అధ్యక్షుడు అనంతుల విద్యాసాగర్ ను తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా గెలిచిన అనంతుల విద్యాసాగర్ ను కాలనీవాసులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నామీద కాలనీవాసులు పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా వారికి ఎటువంటి సమయంలో నైనా సేవలందించడానికి నేను సిద్ధంగా ఉంటానని తెలిపారు. కాలనీ అభివృద్ధికి శాయ శక్తుల నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ జూనియర్ ట్చైక్‌బాల్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ విజయవంతం

**రంగారెడ్డి జిల్లాకు ప్రథమ స్థానం --**
**జాతీయ పోటీలకు తెలంగాణ జట్టు ఎంపిక**
**కొత్తూర్‌లోని లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్లో ఘనంగా**


తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 3

కొత్తూర్‌లోని లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్ వేదికగా తెలంగాణ రాష్ట్ర జూనియర్ అంతర్‌జిల్లా ట్చైక్‌బాల్ ఛాంపియన్‌షిప్--2026 క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ట్చైక్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానం, నిజామాబాద్ జిల్లా ద్వితీయ స్థానం, మహబూబ్‌నగర్ జిల్లా తృతీయ స్థానం సాధించి విజేతలుగా నిలిచాయి.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల ఆధారంగా 2026 అక్టోబర్ 7 నుంచి 10 వరకు అస్సాంలో జరగనున్న జూనియర్ జాతీయ ట్చైక్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణ రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు.జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు: కిరణ్, సుశాంత్, ధనుష్, నితిన్, గోకుల్, శ్రీ వర్షిత్ (రంగారెడ్డి), కె. భాను తేజ, సుశాంత్, శ్రీ హర్ష (నిజామాబాద్), అభిషేక్, అర్జున్ (మహబూబ్‌నగర్), అభిషేక్ సింగ్, జశ్వంత్ (హైదరాబాద్). జట్టుకు సంజీవ్ (నిజామాబాద్) కోచ్‌గా, రాజేందర్ మేనేజర్‌గా వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ట్చైక్‌బాల్ అసోసియేషన్ ఎంపికైన క్రీడాకారులు, కోచ్, మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో తెలంగాణకు అత్యుత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించ





# ప్రభుత్వ స్థలం కంచె తీసిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలి




నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు మూడు





కుత్బుల్లాపూర్ నియోజకవర్గంసర్వే నెంబర్ 23 పేట్ బషీర్ బాద్ నందు విలువైన రెండు ఎకరాల స్థలానికి రెవెన్యూ అధికారులు జూన్ నెలలో కంచె వేస్తే ఆ కంచెను తొలగించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మరియు ప్రభుత్వ భూమికి మళ్లీ కంచె వేసి రక్షించి ప్రజా అవసరాలకు కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ టీం . ఈ ప్రభుత్వ భూమిని గతంలో కేటాయించిన విధంగా డీసీపీ కార్యాలయానికి వాడుకునే విధంగా చూడాలని లేనియెడల ప్రజా అవసరాల కోసం కేటాయించి కాపాడాలని ఈ సందర్భంగా ఆకులు సతీష్ కోరారు. ఈరోజు కుత్బుల్లాపూర్ అధికారులు ప్రభుత్వ భూమిని ప్రైవేటు బిల్డర్ వాడుకోకుండా చూడాలన్నారు. కంచె తొలగించిన వారిపై రెవిన్యూ అధికారులు ఇప్పటివరకు పోలీసులకి ఫిర్యాదు చేయడం లో ఆంతర్యం ఏమిటని అడిగారు, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణమే ఫెన్సింగ్ మరియు బోర్డు తొలగించి కబ్జాకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆకుల సతీష్ కోరారు.

# డివిజన్ 275 లో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి... బిజెపి నాయకులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు3

సీ ఎం సి పరిధిలోని నిజాంపేట సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బండారి లేఅవుట్ డివిజన్ 275 పరిధిలో పెరుగుతున్న జనాభా మరియు ఓటర్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఈ డివిజన్ పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సోమవారం నిజాంపేట సర్కిల్ కు సంబంధించిన అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట సర్కిల్ కు సంబంధించి డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వ్యవహరిస్తున్నారు కాబట్టి ఈ డివిజన్ పరిధిలోని బండారి లేఅవుట్ కమ్యూనిటీ హాల్ మరియు పూజిత్ ఎన్క్లేవ్ కమ్యూనిటీ హాల్ లను కొత్త పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు వాటిని పరిశీలించాలని కోరడం జరిగిందని అలాగే ఈ ప్రాంతాల్లో పెరుగుతున్న ఓటర్ల సంఖ్య దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత పోలింగ్ కేంద్రాలకు కొంతమంది ఓటర్లు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తున్నందున వయోవృద్ధులు పెద్దవారు ఓటింగ్ సరళికి దూరంగా ఉంటున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ పైన అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికారులుఎన్నికల నిబంధనలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనను పరిశీలించి, అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలు ఉపయోగపడతాయని అలాంటి పోలింగ్ కేంద్రాలకు



సులభంగా చేరుకునే విధంగా ఏర్పాట్లు ఉండటం అవసరమని పేర్కొన్నారు.ఓటర్లకు సమీప ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి వస్తే ప్రజల ఎన్నికల భాగస్వామ్యం మరింత పెరుగుతుంది అని డివిజన్ 275లోని ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని బిక్షపతి యాదవ్ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో సచిన్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం భూ గర్భంలో సమస్యలు

**కరీంనగర్ :** తెలంగాణలో రాజకీయంగా వివాదాస్పద అంశాల్లో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిముఖ్యమైనది. భారీ ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మూడేళ్ల నుంచి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, మరియు సుందిళ్ల బ్యారేజీల దిగువన భూగర్భంలో అనేక సాంకేతిక లోపాలు ఉన్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ పరీక్షలలో తేలింది. బ్యారేజీల కొన్ని వెంట్స్ (నీరు ప్రవహించే మార్గాలు) కింద ఖాళీ ప్రదేశాలు ఏర్పడి నీరు చేరడం (కేవిటీస్), పెద్ద పరిమాణంలో బోల్డర్లు, దెబ్బతిన్న రాతి పొరలు, రాళ్ల దిగువ భాగాన పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఈ జియోఫిజికల్ పరిశీలనల ఆధారంగా పుణెలోని ప్రసిద్ధ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ డైరెక్టరు సెల్వబాలన్ ఒక సమగ్ర నివేదికను తెలంగాణ నీటిపారుదల శాఖకు పంపారు. 3 బ్యారేజీల దిగువన సుమారు 30 మీటర్ల లోతు వరకు భూగర్భంలో ఉన్న పరిస్థితులు, సీపేజీ మార్గాలు, అనామలీస్ (భిన్నమైన పరిస్థితులు)ను అధ్యయనం చేయడానికి ఈ అధునాతన జీపీఆర్ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించింది. ఈ అధ్యయనంలో భాగముగా మూడు బ్యారేజీల్లోని మొత్తం 225 వెంట్లకు గాను 217 వెంట్స్ వద్ద క్షేత్రస్థాయి అధ్యయనాలు జరిగాయి. ఈ నివేదికలోని వివరాల ప్రకారం, మేడిగడ్డ బ్యారేజీలోని 7 వెంట్స్ దిగువన అత్యంత తీవ్రమైన అనామలీస్ నమోదయ్యాయి. కీలకమైన మేడిగడ్డలోని 7వ బ్లాక్‌కు చెందిన 17, 18, 19, 20, 21 వెంట్లలోనూ, 8వ బ్లాక్‌లోని 7వ వెంట్‌లోనూ, 5వ బ్లాక్‌లోని 35వ వెంట్‌లోనూ ఈ భూగర్భ లోపాలను గుర్తించినట్లు నివేదికలో తెలిపారు. ఇదే ప్రాజెక్టులోని అన్నారం బ్యారేజీలోని 5వ బ్లాక్‌లో ఉన్న 47వ వెంట్ ఎగువ భాగంలోనూ, సుందిళ్ల బ్యారేజీలో 25, 31, మరియు 53వ వెంట్స్ వద్ద ఎగువ, దిగువ ప్రాంతాలలో సమస్యలు ఉన్నట్లు తేలింది. ఈ 3 బ్యారేజీలలో కలిపి మొత్తం 11 వెంట్స్ కింద మాత్రమే ఎలాంటి సమస్యలు లేదా అనామలీస్ లేవని, మిగతా వాటిలో చిన్న సమస్యలు ఉన్నాయని నివేదికలో వెల్లడించినట్లు సమాచారం. మేడిగడ్డ వద్ద నీటి ఉధృత ప్రవాహాల కారణంగా ఇసుక కొట్టుకుపోయి, రాఫ్ట్ దిగువన పెద్ద ఎత్తున శూన్య ప్రాంతాలు ఏర్పడ్డాయి. 6 వెంట్స్ వద్ద పదికి పైగా విభిన్నమైన అనామలీస్ జోన్లను శాస్త్రవేత్తలు నమోదు చేశారు. ఇటువంటి పరిస్థితులు నీటి అంతర్గత సీపేజ్, పైపింగ్ వంటి ప్రమాదకర పరిణామాలకు దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, జీపీఆర్ పరీక్షలు కేవలం భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి మాత్రమే పరిమితమని, నేరుగా స్ట్రక్చరల్ లోపాలను ఇవి నిర్ధారించలేవని సీడబ్ల్యూపీఆర్ఎస్ స్పష్టం చేసింది. అందువల్ల పునరావాస లేదా మరమ్మతు పనులు ప్రారంభించే ముందు బోర్‌హోల్, కోర్ డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ వంటి ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించడం అనివార్యమని సూచించింది.ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణ సమయంలో ముందస్తు భూగర్భ అన్వేషణ పరీక్షలు చేపట్టకపోవడం వల్లే ఈ సమస్యలు ముందుగా గుర్తించలేకపోయినట్లు ఇంజినీరింగ్ టీమ్ పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం ఈ నివేదికను బయటపెట్టడం గానీ, మంత్రులు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు గానీ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ ( సీడబ్ల్యూపీఆర్ఎస్) నివేదికపై స్పందిస్తే మరిన్ని విషయాలు బయిటకు వచ్చే అవకాశం ఉంది

## ఇప్పుడు అదిలాబాద్ ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్

**అదిలాబాద్ :** ఏపీలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం కాగా, దీనిపై కూటమి ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ఇది తమ ఘనతేనని క్లెయిమ్ చేస్తున్నాయి. తమ హయాంలోనే దాదాపు ఎయిర్ పోర్ట్ పనులు పూర్తికాగా, సీఎం చంద్రబాబు ఫినిషింగ్ వర్క్స్ పూర్తి చేశారని వైసీపీ అంటోంది. తాము ఏది సాధించినా క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీకి అలవాటు అయిందంటూ కూటమి నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ విషయంలోనూ క్రెడిట్ గేమ్ మొదలైంది.

## తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు : ఏసీపీ రవికిరణ్ రెడ్డి




ఏడు నెలల్లో హత్య, అత్యాచారం సహా 10 కీలక కేసుల్లో నిందితులకు జైలు శిక్షలు

సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్ట సాక్ష్యాలతో న్యాయం సాధించిన మియాపూర్ పోలీసులు

తెలుగుజ్యోతి మియాపూర్, ఆగస్టు 3:

తప్పు చేసిన ప్రతి ఒక్కరూ చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరం చేసిన వారికి శిక్ష తప్పదని ఏసీపీ రవికిరణ్ రెడ్డి స్పష్టం చేశారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కీలక కేసుల్లో నిందితులకు జైలు శిక్షలు ఖరారైన సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
మియాపూర్ పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు, పట్టుదలతో సాక్ష్యాధారాల సేకరణ, ప్రాసిక్యూషన్ విభాగంతో సమన్వయం ద్వారా న్యాయం అందించడంలో గణనీయమైన విజయాన్ని సాధిస్తున్నారని తెలిపారు. గత ఏడు నెలల కాలంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మూడు హత్య కేసులు, నాలుగు అత్యాచార కేసులు సహా మొత్తం పది తీవ్రమైన నేర కేసుల్లో నిందితులకు న్యాయస్థానాలు జైలు శిక్షలు విధించినట్లు వెల్లడించారు.దర్యాప్తు అధికారులు క్షుణ్ణంగా కేసులను విచారించడం, న్యాయస్థానంలో బలమైన సాక్ష్యాలను సమర్పించడం, సంధాన అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. హత్యలు, అత్యాచారాలు, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు గణనీయమైన జైలు శిక్షలు విధించడం ద్వారా న్యాయం జరిగిందన్నారు. ఈ విజయాలు మియాపూర్ పోలీసుల నిబద్ధతకు నిదర్శనమని, ఘోర నేరాలపై వేగవంతమైన, వృత్తిపరమైన దర్యాప్తు నిర్వహించడం, బాధితులకు న్యాయం అందించడం, నేర న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడం, అలాగే తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని తప్పకుండా న్యాయస్థానం ముందు నిలబెట్టి శిక్షపడేలా చేస్తామనే బలమైన సందేశాన్ని సమాజానికి అందిస్తున్నాయని ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు.

## కలెక్టర్ గారు ఆదుకోండి





కరోనా కాలం అద్దె మినహాయించండి

రద్దు చేసిన షాపులను తిరిగి కేటాయించండి

బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ వినతి

ఈరోజు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి గారిని కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల సేవా అభివృద్ధి సంఘం (ఎస్సీ కార్పొరేషన్) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి అద్దె దుకాణాలను కేటాయించారని తెలిపారు. అయితే 22 మార్చి 2020 నుంచి కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా విధించిన లాక్‌డౌన్ మరియు ఆర్థిక మాంద్యం వల్ల వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో దుకాణాలు పొందిన యువత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో 22 మార్చి 2020 నుంచి 22 మార్చి 2022 వరకు గల రెండు సంవత్సరాల అద్దె బకాయిలను పూర్తిగా మినహాయించాలని, అలాగే కరోనా ప్రభావం కారణంగా కోల్పోయిన వ్యాపార అవకాశాలను పరిగణనలోకి తీసుకుని అదనంగా రెండు సంవత్సరాల లీజు కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా అద్దె బకాయిల పేరుతో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ), కొంతమంది యువతపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అద్దె చెల్లించలేకపోయిన కారణంగా రద్దు చేసిన దుకాణాలను తిరిగి అదే లబ్ధిదారులకు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం మరియు జీవనోపాధి హక్కుల పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నిరుద్యోగ ఎస్సీ యువతను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ శేర్లింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ పి. చిన్న, గడ్డ రాజేశ్వర్, డి. దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పై ప్రవల్లికకు మా వైపు నుంచి ఎప్పుడూ గౌరవమే....

**రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను వాడుకునే సంస్కృతి స్థానిక కూటమి నాయకులు ది....**

**ఆమదాలవలస నియోజకవర్గం :** ఎస్పై ప్రవల్లిక తమకు ఆడపడుచు లాంటి వారని, ఆమె పట్ల తమకు ఎప్పుడూ గౌరవ భావమే ఉందని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. వ్యక్తిగతంగా ఆమెపై ఎలాంటి ద్వేషం, విమర్శలు లేదా అవమానకరమైన ఉద్దేశం తమకు ఎప్పుడూ లేదని స్పష్టం చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను ముందుకు తెచ్చి వివాదాల్లోకి లాగడం తెలుగుదేశం పార్టీ చేస్తున్న రాజకీయాల్లో భాగమేనని వారు ఆరోపించారు. టీడీపీ నాయకత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను ఉపయోగించుకుంటూ, చివరికి వారినే ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఎస్పై ప్రవల్లిక కి ప్రస్తుతం ఎదురవుతున్న పరిస్థితులకు కూడా టీడీపీ రాజకీయాలే కారణమని అభిప్రాయపడ్డారు.మహిళలను గౌరవించడం వైఎస్సార్సీపీ సంస్కారమని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం తమ పార్టీ ఎప్పుడూ పాటించే విలువల్లో ఒకటని నాయకులు తెలిపారు. రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చని, కానీ వాటిని మహిళలను లక్ష్యంగా చేసుకుని లేదా వారిని అవమానించే విధంగా వ్యక్తపరచడం తమ విధానం కాదని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమయంలో టీడీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత అంశాలను తెరపైకి తీసుకువచ్చి అనవసర వివాదాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.ప్రవల్లిక తమ కుటుంబ సభ్యురాలిలాంటి వారేనని, ఆమె పట్ల తమ గౌరవం ఎప్పటికీ కొనసాగుతుందని, రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను వాడుకునే సంస్కృతి తమది కాదని వైఎస్సార్సీపీ నాయకులు పునరుద్ఘాటించారు. మహిళల గౌరవం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, సమాజంలో మహిళలకు మరింత గౌరవం, భద్రత కల్పించే దిశగా తమ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.



# అయోమయంలో ఆరోగ్యశాఖ

-మొదటిపేజీ తరువాయి

శాఖలోని అత్యంత కీల కమైన హెచ్ఓడీ పోస్టుల్లో చాలావరకు ఇన్‌చార్జ్జి అధికారులే బాధ్యతలు నిర్వహిస్తుండటంతో పాలనలో స్పష్టమైన లోటు కనిపి స్తోంది. ఇన్‌చార్జ్జీలుగా పనిచేస్తున్న అధికారు లు తమ అసలు బాధ్యతలతోపాటు అద నపు బాధ్యతలు నిర్వహించాల్సి రావడం, కీలక విధాన నిర్ణయాలు తీసుకోవడంలో సంకోచించడం, ఫైళ్ల పరిష్కారం లో జాప్యం వంటి సమస్యలు శాఖ పనితీరుపై ప్రభావం చూపుతున్నాయని అధికారులు సైతం అంగీకరిస్తున్నారు.జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నిర్వహణకు కీలకమైన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) కమిషనర్ పదవి ఖాళీ అయి రెండు నెలలు దాటింది. టీవీవీపీ కమిషనర్‌గా డాక్టర్ అజయ్‌కుమార్ మే 31న పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి వైద్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూనే ఇన్‌చార్జ్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. పాలన పరమైన విధుల్లో బిజీగా ఉండే ప్రభుత్వ కార్యదర్శి.. అదనపు బాధ్యత అయిన టీవీవీ పీపై పూర్తిస్థాయి దృష్టి కేంద్రీకరించలేక పో తున్నారు.

దీన్ని అలుసుగా తీసుకొని టీవీ వీపీ పరిధిలోని ఆసుపత్రుల్లో వైద్య సేవలు మందగించాయనే ఆరోపణలు న్నా యి. వర్షాకాలంలో పల్లెలు, గిరిజన ప్రాంతాల్లో రోగాలు విజృంభించే అవకాశం ఉన్న పరిస్థి తుల్లో ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులతో మానిటరింగ్ చేయా ల్సిన టీవీవీపీ కమిషనర్ లేకపోవడం లోటు గా మారింది. టీవీవీపీ కమిషనర్ నియా మకం కోసం అర్హుల జాబితాను తయారు చేసి ఫైల్‌ను సీఎంకు పంపించగా, రెండు నెలలు దాటినా నిర్ణయం తీసుకోలేదు.

తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్‌గా విద్యావతి పదవీ విరమణ చేసి సంవత్సరం గడుస్తున్నా రెగ్యులర్ నియామకం జరగ లేదు.డిప్యూటీ డైరెక్టర్ విద్యుల్లత ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. నర్సింగ్ కళా శాలలకు అనుమతులు, నమోదు ప్రక్రియ, నర్సుల రిజి స్ట్రేషన్, తనిఖీలు వంటి కీలక బాధ్యతలు ఈ కౌన్సిల్ పరిధిలో ఉంటాయి. పూర్తిస్థాయి అధిపతి లేకపోవడంతో అనేక పరిపాలనా నిర్ణయాలు పెండింగ్‌లో ఉన్న ట్లు తెలుస్తోంది. ఇన్ చార్జిగా వ్యవహరిస్తున్న విద్యుల్లత ఏకంగా మూడు పోస్టులను నిర్వ హిస్తూ, కొత్త నియా మకానికి సహకరించడం లేదనే ఆరోపణలున్నాయి.

**ఆయుష్ శాఖలోనూ అంతే...**

ఆయుర్వేదం, యోగా, యునానీ, సిద్ధ, హోమియోపతి సేవల విస్తరణకు బాధ్యత వహించే ఆయుష్ శాఖలో కూడా పూర్తి స్థాయి డైరెక్టర్ లేకుండా ఇన్‌చార్జ్జి వ్యవస్థనే సాగిస్తున్నారు. ఇన్‌చార్జ్జి డైరెక్టర్‌గా శ్రీకాంత్‌బాబు ఉన్నారు. తాజాగా మంగళవారం ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా నాన్ కేడర్ అధికారి కె. విద్యాసాగర్‌ను నియమించారు. గత కొంతకాలంగా ఈ పదవి కూడా ఇన్‌చార్జ్జి పాలనలోనే ఉంది.

**ప్రజారోగ్యంలో 12 ఏళ్లుగా..**

రాష్ట్ర ప్రజారోగ్య వ్యవస్థకు ప్రధాన కేంద్రంగా భావించే డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (డీపీహెచ్) కార్యాలయంలో 12 ఏళ్లుగా పూర్తిస్థాయి డైరెక్టర్ నియామకం జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పోస్టును రెగ్యులర్ పోస్టుగా పునరుద్ధరించినప్పటికీ ఇప్పటివరకు నియామకం చేపట్టలేదు. అలాగే డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పోస్టు భర్తీకి అవసరమైన డిపార్ట్‌మెంటల్ ప్రమో షన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉన్నా నెలల తరబడి అది జరగడం లేదు. సీనియర్ అధికారుల పదోన్నతులు, పోస్టింగ్‌లు నిలిచిపోవడంతో దిగువస్థాయి పాల నపై కూడా ప్రభావం పడుతోంది.

# అవయవ దానంపై అవగాహన

## కిమ్స్ ఆధ్వర్యంలో ‘అంగదాన్ జీవన్ సంజీవని అభియాన్’ కార్యక్రమం



అవయవ దానం చేయడం ద్వారా ఒక వ్యక్తి మరణానంతరం కూడా పలువురికి జీవం ప్రసాదించగలమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సమాజంలో అవయవ దానంపై ఉన్న అపోహ లను తొలగించేందుకు విస్తృత అవగాహన అవసరమని చెప్పారు. జాతీయ స్థాయి అవయవ దాన అవగాహన కార్యక్రమం ‘అంగదాన్ జీవన్ సంజీవని అభియాన్?’లో భాగంగా కిమ్స్? కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ అండ్? మేనేజింగ్ డైరెక్టర్ డా. బి. భాస్కరరావు పాల్గొన్నారు. కిమ్స్ హాస్పిటల్స్, నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్), కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్?లో ఈ కార్యక్రమం జరిగింది. “అవయవ దానం -- ప్రాణదానం చేయండి, మానవత్వపు వారసత్వాన్ని నిలబెట్టండి” అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**మానవతా సేవలో అత్యున్నతమైన కార్యం**

అవయవ దానం అనేది మానవతా సేవలో అత్యున్నతమైన కార్యమని కిమ్స్ మెడికల్ ఎడ్యూకేషన్ (అకాడెమిక్స్) డైరెక్టర్ డా. ఎస్. మణిమాల రావు పేర్కొన్నారు. సమాజంలో ప్రతి కుటుంబం ఈ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. మరణానంతరం అవయవ దానం చేయాలనే సంకల్పం ఎన్నో కుటుంబాలకు కొత్త ఆశను ఇస్తుందని చెప్పారు.

**ఎనిమిది మందికి ప్రాణదానం**

గుండె, ఊపిరితిత్తుల మార్పిడి నిపుణుడు డా. సందీప్ అట్టావర్ మాట్లాడుతూ బ్రెయిన్ డెత్ అనంతరం జరిగే అవయవ దానం ద్వారా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు వంటి కీలక అవయవాలను అవసరమైన రోగులకు మార్పిడి చేసి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ఒక అవయవ దాత ఎనిమిది మందికి ప్రాణదానం చేయడంతో పాటు 50 మందికి పైగా జీవన నాణ్యతను మెరుగుపరచగలడని స్పష్టం చేశారు.

**విద్యాసంస్థలు ముందుకు రావాలి**

ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవయవాల మార్పిడిపై అవగాహ వస్తోందని కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ డాక్టర్. సహారియా, డాక్టర్. ఉమ మహేశ్వరరావులు అన్నారు. వీటిపై ఇంకా మరింతగా అవగాహన రావాలని చెప్పారు. అవయవాల మార్పిడితో జీవన నాణ్యత పెరుగుతుందన్నారు. యువతలో అవయవ దానంపై సానుకూల దృక్పథం పెంపొందించేందుకు విద్యాసంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**కుటుంబ సభ్యులకు సత్కారం**

కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ సీఓఓ డా. సౌరబ్ లాల్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు సమాజంలో అవయవ దాన సందేశాన్ని తీసుకెళ్లే రాయబారులుగా పనిచేయాలని సూచించారు. ఆర్గాన్ డోనేషన్, కెడవార్ ట్రాన్స్ ప్లాంట్ సర్వీస్ ప్రెసిడెంట్ కె. మంగాదేవి ఆధ్వర్యంలో అవయవదానం చేసిన వారికి, ఆయా కుటుంబ సభ్యులకు సత్కారం చేశారు.

**వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన**

ఈ కార్యక్రమంలో అవయవ దాన ప్రాముఖ్యత, దాత నమోదు విధానం, బ్రెయిన్ డెత్ అనంతరం అనుసరించే వైద్య ప్రక్రియలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్యార్థులు అవయవ దాన ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు డా. హారిణి చెబ్రోలు, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా నిర్వాహకులు మాట్లాడుతూ “అవయవ దానం మహాదానం, ఒక నిర్ణయం ఎన్నో ప్రాణాలను కాపాడగలదు” అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలని కోరారు.

# కాక్రోచ్ తరహాలో క్రిమినల్ వేస్ట్ పార్టీ?



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల ఉద్యోగార్హతలు, స్కిల్స్ లోపంపై మాట్లాడుతూ చేసిన క్రిమినల్ వేస్ట్ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర తుఫాను రేపాయి. ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నా కనీసం ఒక ఉద్యోగ దరఖాస్తు కూడా సొంతంగా నింపలేకపోతున్నారని, ఇది విద్యావ్యవస్థ పరిధిలో క్రిమినల్ వేస్ట్ అని ఆయన వ్యాఖ్యానించడం విమర్శలకు దారితీసింది. ఈ కామెంట్లపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేత ఈటల రాజేందర్ వంటి వారు యువతను కించపర్చారని రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలు రేవంత్ రెడ్డిపై విరుచుకుప డ్డారు. సీఎం వెంటనే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొఫెషనల్ అర్హతలు, కనీస పోటీ పరీక్ష రాసిన అనుభవం లేని సీఎం యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపిస్తూ, జెన్-జీ యువత , ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ వ్యాఖ్యలపై తిరగబడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. డిజిటల్ మాధ్యమాల్లో రేవంత్ వ్యాఖ్యలపై విద్యార్థుల నిరసనను ఒక రాజకీయ ఉద్యమంగా మార్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా విభాగాలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి.తాజాగా సోషల్ మీడియాలో కాక్రోచ్ అనే పదాన్ని ఒక విమర్శగా ఉపయోగించినప్పుడు, దాన్ని ప్రతిఘటిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో, సరిగ్గా అలాగే ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలను రీ-బ్రాండ్ చేస్తూ క్రిమినల్ వేస్ట్ అనే ట్యాగ్‌ను విద్యార్థులు ఒక నిరసన చిహ్నంగా మలుచునేలా చేసేందుకు రాజకీయ పార్టీలు ప్రోత్సాహం ఇస్తున్నాయి. మేము క్రిమినల్ వేస్ట్ కాము.. నవ తెలంగాణ నిర్మాతలము అనే హ్యాష్‌ట్యాగ్‌లు, మీమ్‌లు, షార్ట్ వీడియోలతో జెన్-జీ తీవ్రస్థాయిలో రీ-కౌంటర్లు ఇస్తోంది. ఈ భావోద్వేగాన్ని ప్రతిపక్షాలు క్యాష్ చేసుకోవడానికి క్రిమినల్ వేస్టే పార్టీ పెట్టేలా యువజన సమూహాలను ఆన్‌లైన్ వేదికగా ప్రోత్సహించేందుకు సిద్ధమవుతున్నాయి.భారత రాజకీయాల్లో ముఖ్యంగా పొలిటికల్ మీమ్‌లతో ఆడుకునే ప్రస్తుత జెన్-జీ తరం ఎప్పటికప్పుడు సరికొత్త నెరేటివ్‌లను సృష్టిస్తుంది. ఒక వివాదాస్పద పదాన్ని పట్టుకుని దాన్నే ఒక ఐడెంటిటీగా మార్చుకోవడం గ్లోబల్ డిజిటల్ ట్రెండ్. గతంలో కేటీఆర్, ఇతర నేతలు ఉపయోగించిన పదాలను కాంగ్రెస్ ట్రోల్ చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ సీఎం వ్యాఖ్యలను బీఆర్ఎస్ అస్త్రంగా మార్చుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై విద్యార్థులు ఆత్మగౌరవ నిరసనలు తెలుపడానికి ప్రతిపక్ష పార్టీలు వెనకుండి బ్యాకింగ్, టెక్నికల్ సపోర్ట్, ట్రెండింగ్ ప్రోత్సాహాన్ని అందించడం ఖాయంగా కనిపిస్తోంది.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం విద్యాసంస్కరణలేనని కాంగ్రెస్ వర్గాలు సమర్థిస్తున్నాయి. డిగ్రీలు ఉన్నా స్కిల్స్ లేని విద్యార్థులను తీర్చిదిద్దడానికి జర్మనీ, ఫిన్లాండ్ మోడల్స్‌లో మొదటి రెండేళ్లు బేసిక్ విద్య, చివరి రెండేళ్లు ప్రాక్టికల్ విదేశీ లాంగ్వేజెస్, అప్రెంటిస్‌షిప్ నైపుణ్యాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొంటున్నారు. అయితే, విధానపరమైన లోపాన్ని ఎత్తిచూపే క్రమంలో వాడిన క్రిమినల్ వేస్ట్ అనే పదం కమ్యూనికేషన్ ఫెయిల్యూర్‌గా మారి, రాజకీయ ప్రత్యర్థులకు రాజకీయ ఆయుధంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు జెన్-జీ అసంతృప్తిని క్రిమినల్ వేస్ట్ ఉద్యమంగా మార్చేందుకు ఎంత ప్రయత్నించినా, అది ఎంతకాలం మనుగడ సాగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## గ్రీన్‌ఫీల్డ్.. రయ్‌రయ్

-మొదటిపేజీ తరువాయి

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు ప్రారంభ స్థానం నుంచి అనుమతిస్తున్నారు.

**2017లో రూ.3,573 కోట్లతో...**

భారత్ మాల ఎకనామిక్ కారిడార్ పథకం కింద ఖమ్మం--దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఖమ్మంరూరల్ మండలం తల్లంపాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి సమీపంలో ఉన్న దేవరపల్లి వరకు 165 కిలోమీటర్ల నిడివితో నిర్మించగా, తెలంగాణలో 90 కి.మీ., ఏపీలో 75 కిలోమీటర్ల మేర ఈ రహదారి ఉంటుంది. 2017లో డీపీఆర్ సిద్ధం కాగా, రూ.3,573 కోట్లతో కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. 2018 నాటికే భూసేకరణ పూర్తి చేశారు. ఈ రహదారి నిర్మాణంలో పలు అడ్డంకులు ఎదురైనా ఎట్టకేలకు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

**తగ్గనున్న ప్రయాణ సమయం**

ఈ హైవే అందుబాటులోకి రావడంతో హైదరాబాద్, రాజమండ్రి, విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం ఉండదు. తద్వారా సుమారు 56 కి.మీ., సూర్యాపేట నుంచి చూస్తే దాదాపు 100 కి.మీ. దూరం తగ్గుతుంది. గతంలో సూర్యాపేట నుంచి విజయవాడ మీదుగా రాజమండ్రి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టేది. కొత్త హైవేతో కేవలం ఐదు గంటల్లోనే గమ్యం చేరుకోవచ్చు. ఈ కారిడార్ ద్వారా ఏపీలోని ఏడు జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, కోల్‌కతా వరకు నేరుగా అనుసంధానం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

**ప్రత్యేకతల రహదారి**

ఖమ్మం--దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్‌వేగా చెప్పవచ్చు. నిర్ణీత ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద మాత్రమే ప్రవేశం కల్పిస్తూ ప్రతీ 18 కి.మీ.కు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ వసూలుకు 'క్లోజ్డ్ టోలింగ్ సిస్టం'ను అందుబాటులోకి తెచ్చారు. భద్రతా కోణంలో ఐదుచోట్ల అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఏటీఎంఎస్), ప్రతీ రెండు కి.మీ.కు 360 డిగ్రీల సీసీ కెమెరాలు, సోలార్ దీపాలు, ప్రతీ ఐదు కి.మీ.కు ఒక ఎమర్జెన్సీ ఓపెనింగ్‌లు ఏర్పాటు చేశారు. అతివేగం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను ఏఐ కెమెరాల ద్వారా గుర్తించి నేరుగా చలాన్లు జారీ చేస్తారు. ప్రతీ 50 కిలోమీటర్లకు ఐదు ఎకరాల విస్తీర్ణంలో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్‌ల వంటి సదుపాయాలు కల్పించే పనులు మొదలయ్యాయి. క్యూఆర్ కోడ్ ద్వారా సమీప పోలీస్‌స్టేషన్, పెట్రోల్ బంక్ వివరాలు తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఈ హైవేపై గరిష్టంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వీలుంది.

**గ్రీన్‌ఫీల్డ్ హైవే వివరాలు**

ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు దూరం 165 కి.మీ.
తెలంగాణలో నిడివి 90 కి.మీ.
ఆంధ్రప్రదేశ్‌లో నిడివి 75 కి.మీ.
మొత్తం వ్యయం రూ. 3,573 కోట్లు

## రుణం తీర్చుకునేందుకు పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి

ఉంటామని చెప్పారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ సింగిల్ విండో విధానంలో అన్ని అనుమతులు అందిస్తున్నామని, ప్రవాసులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం నేడు తెలంగాణకు పెద్ద ఆస్తులుగా మారాయని గుర్తుచేశారు. ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్డును దాటి మిగతా జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తున్నామని, వాటిని అనుసంధానం చేస్తూ కొత్తగా 36 రేడియల్ రోడ్లను ప్లాన్ చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు దీటుగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆ ప్రాంతాన్ని ఆనుకుని సరికొత్తగా 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వివరించారు. మూసీ నది పునరుజ్జీవం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో హైదరాబాద్ రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. ప్రపంచంలోని ఎక్కడున్న తెలంగాణ వాసులైనా.. రాష్ట్రంలో ఉన్న తమ కుటుంబసభ్యుల సమస్యలనైనా ప్రత్యేక వ్యవస్థ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భట్టి హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కొనసాగుతున్న నేపథ్యంలో విదేశాల్లో ఉన్న తెలంగాణ పౌరులు ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు.

## మళ్లీ తెలంగాణలో ఆ వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

అమల్లోకి రాకముందు వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ‘బ్లాక్ డెవలప్‌మెంట్ సిస్టమ్’కొనసాగిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షాసమావేశం సందర్భంగా మండలాల్లో అన్ని శాఖల అభివృద్ధి పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో) ద్వారా పర్యవేక్షింపజేయాలని పీఆర్‌శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. మండలస్థాయిలో టీచర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర వ్యవస్థలన్నీ కూడా ఎంపీడీవోకే రిపోర్ట్ చేసేలా చర్యలు ప్రభుత్వం చేపట్టే అవకాశాలున్నాయనే అభిప్రాయం అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో బ్లాక్ డెవలప్‌మెంట్ వ్యవస్థ ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో మనరాష్ట్రంలోనూ 2,3 మండలాలకు ఇన్‌చార్జిగా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు (బీడీవో) వ్యవహరించిన విషయం తెలిసిందే.

అయితే మళ్లీ తెలంగాణలో ఆ వ్యవస్థ అమలు సాధ్యాసాధ్యాలపై అధికారుల్లో సందేహాలు వ్యక్తమౌతున్నాయి. మండలస్థాయిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పరిశీలన, అన్ని శాఖలకు సంబంధించిన పనుల పర్యవేక్షణ వంటివి ఎంపీడీవోల ద్వారా చేయొచ్చునేమో కానీ మొత్తం బ్లాక్ డెవలప్‌మెంట్ వ్యవస్థను మళ్లీ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం ఏ మేరకు సాధ్యమనే ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ఆర్థిక పరంగా చూస్తే, బ్లాక్ డెవలప్‌మెంట్ వ్యవస్థ ఎక్కువ నిధులతో, మెరుగైన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంటుంది. దీనికి భిన్నంగా మండల వ్యవస్థ పరిపాలనా పరంగా ప్రజలకు దగ్గరగా ఉన్నప్పటికీ, నిధులు, ఆర్థిక ఆమోదాల కోసం ఎప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం వైపు చూడాల్సి రావడం దీని ప్రధాన బలహీనతగా పరిగణిస్తున్నారు. బ్లాక్ లెవల్ అభివృద్ధి (మధ్యస్థాయి పంచాయతీ) వ్యవస్థ మనదేశంలోని 20కు పైగా రాష్ట్రాలు, ఎంపిక చేసిన కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలులో ఉంది. దేశవ్యాప్తంగా 6,700 కంటే ఎక్కువ మధ్యంతర బ్లాక్ పంచాయతీల ద్వారా పనిచేస్తోంది.

**బ్లాక్ డెవలప్‌మెంట్ 3--అంచెల వ్యవస్థ ఇదీ...**

--మొదటి అంచె (గ్రామ స్థాయి):గ్రామ పంచాయతీ
--రెండవ అంచె (మధ్యస్థ / బ్లాక్ స్థాయి): పంచాయతీ సమితి-- ఇదే బ్లాక్ డెవలప్‌మెంట్ సిస్టమ్
--మూడవ అంచె (జిల్లా స్థాయి): జిల్లా పరిషత్

**మండల వ్యవస్థ ఇలా...**

-- ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ పదవుల ఆధారంగా క్షేత్రస్థాయిలో ప్రజలు, నాయకులు దీనిని సహజంగా 5--అంచెల వ్యవస్థగా పరిగణిస్తారు. గ్రామీణ ఓటరు 5 రకాల ప్రతినిధులు/స్థాయిలను చూస్తారు.
-- చట్టప్రకారం ఇవి 3 అంచెలే (గ్రామం, మండలం, జిల్లా) అయినప్పటికీ, అధికారాలు, ఎన్నికల విభజన వల్ల ఇది 5 అంచెలుగా (ఫైవ్ టైర్) కనిపిస్తాయి.
-- గ్రామ పంచాయతీ కింది స్థాయి పాలన (సర్పంచ్‌ల ద్వారా)
-- మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు (ఎంపీటీసీ): మండల స్థాయి ప్రజాప్రతినిధి
-- మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) అధ్యక్షుడు : మండల స్థాయి రాజకీయ అధినేత
-- జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు (జడ్పీటీసీ): జిల్లా స్థాయి ప్రజాప్రతినిధి.
-- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ (జడ్పీపీ) : జిల్లా స్థాయి రాజకీయ అధినేత



## నాలా మింగేస్తే...
# నగరం మునిగిపోదా?

చందానగర్ లో నాలా,బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలేవి?

హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్,సీఎంసీ అధికారుల మౌనంపై ప్రశ్నలు ?

బఫర్ జోన్ లో ప్రహరీ తొలగిస్తామన్న తహశీల్దార్ హామీ అమలు ఎప్పుడు?

**నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్న యంత్రాంగం... చందానగర్ సర్వే నంబర్ 27 వ్యవహారంలో మాత్రం ఎందుకు నెమ్మదించింది? క్షేత్రస్థాయిలో పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.స్థానికులు, ప్రజాసంఘాల ఆరోపణల ప్రకారం, సర్వే నంబర్-27 పరిధిలోని ప్రభుత్వ భూమి, గంగారం నాలా, బఫర్ జోన్‌కు సంబంధించిన అంశాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని స్పష్టంగా తేటతెల్లం అవుతున్నా వాటిపై నిరంతరం ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.**



శేరిలింగంపల్లి, ఆగస్టు 3 :(తెలుగుజ్యోతి)

నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్న యంత్రాంగం... చందానగర్ సర్వే నంబర్ 27 వ్యవహారంలో మాత్రం ఎందుకు నెమ్మదించింది? క్షేత్రస్థాయిలో పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.స్థానికులు, ప్రజాసంఘాల ఆరోపణల ప్రకారం, సర్వే నంబర్-27 పరిధిలోని ప్రభుత్వ భూమి, గంగారం నాలా, బఫర్ జోన్‌కు సంబంధించిన అంశాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని స్పష్టంగా తేటతెల్లం అవుతున్నా వాటిపై నిరంతరం ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**మొదట అడ్డుకున్నారు...**
**తర్వాత ఎందుకు మౌనం?**

నాలాపై రహదారి నిర్మాణం తొలిసారి చేపట్టిన సమయంలో అధికారులు అడ్డుకుని తొలగించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే కొంతకాలం తర్వాత అదే ప్రాంతంలో మళ్లీ రహదారి నిర్మాణం జరిగినప్పటికీ చర్యలు ఎందుకు నిలిచిపోయాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాలాపై రహదారి నిర్మాణం జరుగుతోందని, దీనివల్ల పరిసర కాలనీలు ముంపు ముప్పును ఎదుర్కొనే అవకాశం ఉందని సీపీఎం నాయకులు హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఎందుకు స్పందన కనిపించలేదని ఆరోపిస్తున్నారు.

**ప్లాన్‌లో రోడ్డు లేదు...**
**ఎన్ఓసీలో మాత్రం నాలాపైనే రోడ్డు!**

ఈ వ్యవహారంలో ప్రధానంగా చర్చకు వస్తున్న అంశం అప్రోచ్ రోడ్. బిల్డింగ్ ప్లాన్‌లో రహదారి స్పష్టంగా కనిపించకపోయినా, ఇరిగేషన్ శాఖ ఎన్ఓసీలో “ూజూజూతీశ్రీఘఎష్ట్ర =శ్రీుఎ శీఅ ఛీుశ్రీు” అని పేర్కొనడం పలు అనుమానాలకు కారణమవుతోందని స్థానికులు అంటున్నారు.నాలాపై రహదారికి అనుమతి ఎలా వచ్చింది? ఏ నిబంధనల ప్రకారం ఎన్ఓసీ ఇచ్చారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

**బఫర్ జోన్‌లో ప్రహరీ... చర్యలు ఎప్పుడు?**

చందానగర్ సర్వే నంబర్-27లో బఫర్ జోన్ పరిరక్షణకు నిబంధనలు ఉన్నప్పటికీ, అక్కడ శాశ్వత నిర్మాణంగా ప్రహరీ గోడ నిర్మించారని స్థానికులు, ప్రజాసంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఈ అంశంపై శేరిలింగంపల్లి తహశీల్దార్ మహిపాల్ రెడ్డి స్పందిస్తూ, బఫర్ జోన్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన విషయాన్ని నిర్మాణదారు అంగీకరించారని, దానిని తొలగించాలని సూచించామని తెలిపారు. ఒకవేళ వారు స్వచ్ఛందంగా తొలగించకపోతే ప్రభుత్వ యంత్రాంగమే తొలగిస్తుందని స్పష్టం చేశారు.అయితే అధికారులు హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రహరీ గోడ తొలగింపు చర్యలు కనిపించక పోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. “నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించిన తర్వాత కూడా చర్యలకు ఆలస్యం ఎందుకు?” అని నిలదీస్తున్నారు. బఫర్ జోన్ పరిరక్షణ విషయంలో అధికారులు ఇచ్చిన హామీ అమలవుతుందా? లేక మరోసారి ఫైళ్లకే పరిమితం అవుతుందా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది.

**రాజకీయ అండే కవచమా?**

ఈ వ్యవహారంలో రాజకీయ ప్రభావం ఉందనే ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. సదరు బిల్డర్ ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కావడం, 2023 ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యంలో రాజకీయ పలుకుబడితోనే వివిధ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు కోరుతున్నారు.



# శ్రీ భూమి హాస్పిటల్స్ ప్రారంభోత్సవం.

డాక్టర్ బాబురావు మరియు డాక్టర్ ప్రణయ శీల మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీ భూమి హాస్పిటల్ ను ప్రారంభించారు.
శ్రీ భూమి ఆస్పటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టరేట్ రేట్ అవార్డు గ్రహీత,
రాష్ట్ర నాయకులు డీ ప్రేమానందం .
డా,, గోపాలకృష్ణ, డా,, రాజు గౌడ్, డా,, విజయ్ కుమార్ సీనియర్ సర్జన్, పి దేవయ్య సామాజికవేత్త (సోషల్ వర్కర్).

















తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక 3 ఆగస్టు.

డా,, బాబురావు, డా,ప్రణయ శీల మేనేజింగ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పట్టణస్థాయిలో పేద ప్రజలు వ్యాధుల బారిన పడిన సందర్భాలను చూసి మేము డాక్టర్ అవ్వాలని అనుకున్నాం అన్నారు. ఆ వృత్తిని ఎంచుకొని కష్టపడి ఉన్నత చదువులు చదివి డాక్టర్ల మయ్యా మన్నారు. పేద అట్టడుగు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో, శ్రీ భూమి హాస్పిటల్ ను నెలకొల్పమన్నారు. ఈరోజు శ్రీ భూమి హాస్పిటల్ ను ప్రారంభించాం. మేము మరి కొంతమంది డాక్టర్లు, డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ రాజు గౌడ్, మరి కొంతమంది కలిసి ంశ్రీ భూమి ఆస్పటల్ ప్రారంభిం చామన్నారు) వ్యాధిగ్రస్తులకు సరైన చికిత్స అందించడమే మా లక్ష్యం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు సేవ చేసి చికిత్స చేయడమే మా కర్తవ్యం అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మాకు సహకరించి మీ ఆశీస్సులు మాకు అందజేయాలన్నారు. మా తోటి డాక్టర్లకు, హాస్పటల్ సిబ్బందికి సహకరించి ఆశీర్వదించాలన్నారు. హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్లను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి సాయాశక్తుల కృషి చేస్తామన్నారు. శ్రీ భూమి హాస్పిటల్లో డాక్టర్లు అనుభవ జ్ఞులైన వారు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాక్రేట్ అవార్డు గ్రహీత డీ ప్రేమానందం, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర నాయకులు, పాల్గొని వారు మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులైన వారు హాస్పిటల్ కి వస్తే వారి పట్ల ప్రేమతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకొని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది, వారి మన్ననలు ప్రశంసలు పొందాలన్నారు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లకు , డాక్టర్లకు, హాస్పటల్ సిబ్బందికి, మా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. పేద ప్రజలకు చికిత్స నిర్వహించి వారి మన్ననలు ప్రశంసలు పొందాలన్నారు. మీరు ఇలా హైదరాబాద్ శివారు ప్రాంతంలో చుట్టుపక్కల మరెన్నో హాస్పిటల్స్ ప్రారంభించాలన్నారు.దశ్రీ భూమి హాస్పిటల్ ను ప్లాట్ నెంబర్ 14, బాలాజీ నగర్, మియాపూర్ ఎక్స్ రోడ్, మదినగూడ శేర్లింగంపల్లి హైదరాబాద్ లో ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ బాబురావు, డాక్టర్ ప్రణయ్ శీల, డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ రాజు గౌడ్, డాక్టర్ పి విజయ్ కుమార్ సీనియర్ సర్జన్,పి, ప్రతిభ, న్యూట్రిషన్ ఈస్ట్,పి ప్రవీణ, న్యూట్రిషన్ అడ్వైజర్ ,కృష్ణ, పి దేవయ్య సామాజిక వేత్త సోషల్ వర్కర్, డీ కమలమ్మ జానయ్య నాయకులు, డి ప్రకాష్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కార్మిక నాయకులు, పి సంజీవరావు, మరియు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, మరియు డాక్టర్ల, వారి స్నేహితులు, బంధువులు, అభిమానులు పాల్గొని అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించినారు.

## అందుబాటులోకి తొలి ప్రైవేట్ ఆయిల్ పామ్

**ఖమ్మం :** తెలంగాణలో తొలి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ఖమ్మం జిల్లా అంజనాపురంలో ఈ నెల 20న ప్రారంభం కానుంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడితో 113.5 ఎకరాల్లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. మలేసియా భాగస్వామ్యంతో దేశంలోనే తలమానికంగా నిలిచే సీడ్ గార్డెన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మరో ఆరు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రముఖ గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించింది. దాదాపు రూ.300 కోట్ల భారీ పెట్టుబడితో 113.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ సమీకృత పరిశ్రమను ఈ నెల 20న ప్రారంభించేందుకు సంస్థ సర్వ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఆహ్వానించారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 700 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ పరిశ్రమలో ఇప్పటికే నర్సరీ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతుండగా.. దాదాపు మూడు లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1.40 లక్షల మేలైన మొక్కలను రైతులకు సరఫరా చేశారు. ఈ పరిశ్రమ పరిధి కిందికి సంగారెడ్డి జిల్లాతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని 12 మండలాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ సరికొత్త ఫ్యాక్టరీతో తెలంగాణలో ఆయిల్‌పామ్ పరిశ్రమల సంఖ్య నాలుగుకు చేరుకోనుంది. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలోని అప్పారావుపేటలో గంటకు 90 టన్నులు, అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, సిద్దిపేట జిల్లా నర్మెటలో గంటకు 30 టన్నులతో కర్మాగారాలు నడుస్తుండగా.. అంజనాపురం కర్మాగారం గంటకు 15 టన్నుల సామర్థ్యంతో అందుబాటులోకి వస్తోంది. ఇదే కాకుండా కల్లూరుగూడెం, బీచ్‌పల్లి, ఇంచర్ల, పెద్దరాత్‌పల్లి, సంకిరెడ్డిపల్లి, యాచారంలలో నిర్మాణ దశలో ఉన్న మరో ఆరు కర్మాగారాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టులో ఏర్పాటు కానున్న సీడ్ గార్డెన్ దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మలేసియా కంపెనీ భాగస్వామ్యంతో గోద్రెజ్ సంస్థ ఈ విత్తన తోటను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే

**విశాఖపట్నం :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేననే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వైఎస్సార్సీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. భూసేకరణ పూర్తి చేయడం, కోర్టు చిక్కులను తొలగించడం, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం వంటి కీలక నిర్ణయాలు జగన్ హయాంలోనే జరిగాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, చంద్రబాబు ‘కొబ్బరికాయ కొట్టింది నేనే,

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223